**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/170/2018. తేది:16-11-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం తీసుకొచ్చిన సంస్కరణలు గుర్తిస్తూ 26వ బిజినెస్ స్కూల్ అఫైర్, దెవాంగ్ మెహతా నేషనల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా ఉపకులపతి డా॥వి.ప్రవణ్‌రావుకు ఎడ్యుకేషన్ లీడర్ షిప్ అవార్డును అందజేసింది. శుక్రవారం నగరంలోని తాజ్‌బంజారా హొటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఉపకులపతి డా॥ప్రవీణ్‌రావు 26వ బిజినెస్ స్కూల్ అఫైర్, దేవాంగ్‌మెహతా నేషనల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధుల నుంచి అవార్డును అందుకున్నారు. జాతీయస్థాయిలో భారత వ్యవసాయ పరిశోధనమండలి ప్రకటించిన ర్యాంకు లలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశంలోనే రెండో ర్యాంకును పొందడం, పరీక్షల విధానంలో సంస్కరణలు, ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించడం, పరిశోధన వ్యాసాలలో కాపీయింగ్ అరికట్టేందుకు ప్లాగియారిజమ్ సాఫ్ట్‌వేర్‌ను అమలు జరు పడం, జాతీయస్థాయి అర్హత పరీక్ష ద్వారా పీజి, పి.హెచ్‌డి అడ్మిషన్లు జరుపడం వంటి పలు సంస్కరణలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. అలాగే విశ్వవిద్యాలయంలో బోధన, పరి శోధన, విస్తరణ రంగాలకు సంబంధించి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌళిక సదు పాయాల కల్పనకు కృషి చేస్తున్నందుకు ఈ అరుదైన గౌరవం ఉపకులపతికి దక్కింది.

విశ్వవిద్యాలయంలోని ప్రయోగశాలలు ఎన్ఎబిఎల్ అక్రిడిటేషన్‌తో పనిచేయడం వియత్నాం రైస్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ అంతర్జాతీయ పరిశోధన సంస్థతో కలిసి పనిచేయడమే కాకుండా పలు జాతీయ అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని బోధన, పరిశోధనలలో పరస్పర సహకారంతో ముందుకు వెళ్తున్నారు. విశ్వవిద్యాలయం ఏర్పడిన అనతికాలంలోనే వివిధ పంటలలో 13 వంగడాలు విడుదల చేసి రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడం వంటి పలు అంశాలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావుకు అందజేశారు.

పౌరసంబంధాల అధికారి